NARAYANA
SPECIALITY HOSPITAL

# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 07 / సంచిక : 06 / జనవరి - 2020 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం



## ఒక్క ఒంటి కే కాదు పంటి కీ సంరక్షణ అవసరం

ముఖం అంధంగా కనిపించాలంటే పలువరసకూ ఎంతో ప్రాధాన్యం ఉంది. హెచ్చుతగ్గులు, ఆరోగ్యం చక్కగా వుండాలంటే నోరు, దంతాల పరిశుభ్రత ఎంతో కీలకమని అధ్యయనాలు చెబుతున్నాయి. దంతాలేకాదు చిగుళ్ళ సమస్యలకు సరియైన చికిత్సలు అందించాలి లేదంటే నోటి దుర్వాసన, పిప్పిపళ్ళ వంటి తీవ్ర సమస్యలకు గురవుతారు. శరీరంలోని భాగాలకే కాదు... ఒక్క దంతచికిత్సలలోనే 9 రకముల చికిత్సా విధానాలు అందుబాటులో వున్నాయి. సమస్యను సకాలంలో గుర్తించి సంబంధిత చికిత్సలు అందించడం పరిశుభ్రత పాటించడం ఒంటికీ... పంటికీ... ఎంతో కీలకం.



దంత వైద్యంలో 9 స్పెషాలిటీ విభాగాలు, 300 డెంటల్ చైర్‌లు, 80 మంది దంత వైద్య నిపుణులు కలిగి గత 19 సంవత్సరాలుగా నెల్లూరు పరిసర ప్రాంత ప్రజలకు విశిష్ఠ వైద్యసేవలు అందిస్తున్న నారాయణ దంత వైద్యశాల మరో వినూత్న సేవలను ప్రారంభించింది ఫాస్ట్ ట్రాక్ డెంటల్ క్లినిక్‌గా ప్రారంభమైన ఈ ఫాస్ట్‌ట్రాక్ డెంటల్ క్లినిక్ నందు అత్యంత వేగవంతంగా సేవలు లభిస్తాయి. పరీక్షలు, ఫార్మశీ ఒకేచోట అందుబాటులో వుంటాయి. ఇందుకోసం ప్రతి విభాగం నుంచి ఒక దంత నిపుణుడు ప్రతి రోజు అందుబాటులో ఉంటారు. వారి వివరాలు మీ కోసం.

### ఇదీ సంగతి...!



ఒక వీధి చివర పండ్ల దుకాణం. అమ్ముతున్న వ్యక్తి చెంప మీద చెయ్యి పెట్టకుని కస్టమర్లకు పండ్లు అమ్ముతున్నాడు. ఒకాయన స్కూటర్ మీద వచ్చి ఆగాడు.

**కస్టమర్ :** యాపిల్స్ ఎలా ఇస్తున్నావయ్యా?

**వ్యాపారి :** ఇవైతే వందకు పది... ఇవి వందకి 8... ఇవి 5...

మాట్లాడటానికి ఇవబ్బంది పడుతున్న అతన్ని గమనించి...

**కస్టమర్ :** ఏంది... పంటి నోప్పా?

**వ్యాపారి :** పిప్పి పన్ను సార్... బాగా నొప్పిగా వుంది. ఆ మూల మీదున్న పళ్ళ ఆస్పత్రికి పోతే సాయంత్రం ఆరింటికి రమ్మన్నారు...

**కస్టమర్ :** ఆయన పిప్పి పళ్ళు చూసే డాక్టర్ కాదే...

**వ్యాపారి :** అదేంది సార్... ఆయన పళ్ళ డాక్టరే కదా!

**కస్టమర్ :** ఆయన పళ్ల డాక్టరే... కానీ ఆయన స్పెషాలిటీ ఆర్థో డాంటిక్స్... అంటే, ఎత్తు పళ్ళు, వంకర పళ్ళు సరిచెయ్యటంలో స్పెషలిస్ట్....

**వ్యాపారి :** అయోమయంగా చూశాడు.

**కస్టమర్:** నువ్వు అమ్మే ఆపిల్స్‌ని మూడు రకాలుగా చేసావే, అలాగే పళ్ల డాక్టర్లలో కూడా రకరకాల స్పెషలిస్ట్‌లు ఉంటారు. ఎత్తువళ్లు సరిచేసేడాక్టరు, చిగుళ్ల వ్యాధులు చూసే డాక్టర్... కట్టుడు పళ్ళ డాక్టరు, చిన్న పిల్లల పళ్ళ స్పెషలిస్ట్, దవడ, పళ్ళ సర్జరీ చేసే డాక్టర్లు... ఇట్లా మొత్త ఇలా తొమ్మిది రకాల పళ్ల డాక్టర్లు ఉంటారు.

**వ్యాపారి :** అలా వెతుక్కుంటూ నేను ఎక్కడికి వెళ్ళగలనుసార్....

**కస్టమర్ :** నీకా అవసరం లేదయ్యా. మన నారాయణ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ఉంది కదా! అక్కడ తొమ్మిది రకాల స్పెషలిస్టులు అన్ని వేళలా అందుబాటులో ఉంటారు. రిసెప్షన్‌లో నీ సమస్య ఎంటో చెబితే వాళ్ళే నీకు అవసరమైన స్పెషలిస్టు దగ్గరికి తీసుకెళతారు. లేటెస్ట్ ఎక్విప్‌మెంట్‌తో సరయిన వైద్యం లభిస్తుంది నారాయణలో.

నారాయణ డెంటల్ హాస్పిటల్ అన్ని రకాల దంద వ్యాధులకు అంతర్జాతీయ స్థాయి చికిత్స

మిగతా 2వ పేజీలో...

## ఈ వైద్య నిపుణుల సారధ్యంలోనే దంత వైద్య సేవలు...



కట్టుడు పళ్లు, ఇంప్లాంట్స్ చేయడంలో విశేషానుభవం కలిగిన డా॥ టి. పవన్ కుమార్ గారు చెన్నైలోని డా॥ ఎం.జి.ఆర్ మెడికల్ యూనివర్శిటీ నందు ఎం.డి.ఎస్ (ప్రోస్తోడాంటిక్స్) 2007లో పూర్తి చేసి ప్రసిద్ధ హాస్పిటల్స్ నందు దంతవైద్య సేవలందిస్తూ... ఎంతో అనుభవంగడించిన వీరు గత 12 సంవత్సరాలుగా నారాయణ డెంటల్ కాలేజ్ హాస్పిటల్ నందు సేవలందిస్తున్నారు.

**డా॥ టి. పవన్ కుమార్**
ప్రోస్తోడాంటిస్ట్



రూట్ కెనాల్, పిప్పిపళ్ల సమస్యలకు అధునాతన పద్ధతుల ద్వారా చికిత్స అందించడంలో స్పెషలిస్ట్ అయిన టువంటి డా॥ ఎం. వెంకటేశ్వర్లు గారు. బెంగుళూరులోని రాజీవ్‌గాంధీ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్‌సైన్సెన్ నందు ఎం.డి.ఎస్ (కన్సర్వేటివ్ డెంటిస్ట్రీ) 2018లో పూర్తిచేసి, ప్రస్తుతం నారాయణ డెంటల్ కాలేజి హాస్పిటల్ నందు సేవలందిస్తున్నారు.

**డా॥ ఎం. వెంకటేశ్వర్లు**
కన్సర్వేటివ్ డెంటిస్ట్



అన్ని రకాల చిగుళ్ల సమస్యలకు చికిత్స అందించడంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందిన డా॥ నగరకంటి శ్రీనివాస్ గారు, చెన్నైలోని డా॥ ఎం.జి.ఆర్ మెడికల్ యూనివర్సిటీ నందు ఎం.డి.ఎస్ (పెరియోడాంటిక్స్) 2016 లో పూర్తి చేసి ప్రస్తుతం నారాయణ డెంటల్ కాలేజ్ హాస్పటల్ నందు సేవలందిస్తున్నారు.

**డా॥ నగరకంటి శ్రీనివాస్**
పెరియోడాంటిస్ట్

2వ పేజీలో... జాగ్రత్త అవసరం వెరికోసివ్ వెయిన్స్
3వ పేజీలో... కాలేయానికి విఘాతం బ్లడ్ ప్రెజర్ తెలుసుకోండి
4వ పేజీలో... అపోహలు - నిజాలు థైరాయిడ్‌కు చికిత్స
5వ పేజీలో... ప్రశ్నా - సమాదానం స్పందన
6వ పేజీలో... సంక్షిప్త సమాచారం

# ఈ వైద్య నిపుణుల సారథ్యంలోనే దంత వైద్య సేవలు...

మొదటి పేజి తరువాయి




రోడ్డు ప్రమాదాలలో ముఖం ఛిద్రం అయిన రోగులకు చికిత్స చేయడంలో నిష్ణాతులు, ఇంప్లాంట్ స్పెషలిస్ట్‌గా ఖ్యాతి గడించిన డా॥ కె.శ్రీధర్‌రెడ్డి గారు తమిళనాడులోని అన్నామలై యూనివర్శిటీ నందు ఎం.డి.ఎస్ (ఓరల్ సర్జరీ) 2009 లో పూర్తి చేసి గత 10 సంతవ్సరాలుగా దంత సమస్య లకు విశేష సేవలందిస్తూ ప్రస్తుతం నారాయణ డెంటల్ కాలేజి హాస్పిటల్ నందు సీనియర్ ఓరల్ మాక్సిల్లోఫేషియల్ సర్జన్‌గా ఉన్నారు.

**డా॥ కె. శ్రీధర్‌రెడ్డి**
ఓరల్ & మాక్సిల్లోఫేషియల్ సర్జన్



ఎత్తు, వంకర పళ్ల సమస్యలకు చికిత్స చేయడంలో నిష్ణాతులుగా పేరుగడించిన డా॥ ఎం.నాగ రవితేజ గారు చెన్నైలోని డా॥ ఎం.జి.ఆర్ మెడికల్ యూనివర్శిటీ నందు ఎం.డి.ఎస్ (ఆర్థోడాంటిక్స్) 2016లో పూర్తి చేసి గత 3 సంవత్సరములుగా నారాయణ డెంటల్ కాలేజి హాస్పిటల్ నందు సేవలందిస్తున్నారు.

**డా॥ ఎం. నాగ రవితేజ**
ఆర్థోడాంటిస్ట్



అన్ని రకాల చిన్న పిల్లల దంత సమస్యలకు చికిత్స అందించడంలో ప్రఖ్యాతిగాంచిన డా॥ ఎ.వి కార్తిక్ గారు డా॥ ఎన్టీఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ నందు ఎం.డి.ఎస్ (పెడొడాంటిక్స్) 2016 లో పూర్తిచేసి గత 3 సంవత్సరాలుగా నారాయణ డెంటల్ కాలేజ్ హాస్పిటల్ నందు సేవలందిస్తున్నారు.

**డా॥ ఎ.వి. కార్తీక్**
పీడోడాంటిస్ట్




**నారాయణ దంతవైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన "ఫాస్ట్‌ట్రాక్ దంత వైద్యశాల" ముఖ్యోద్దేశం ఒకే చోట అన్ని రకాల దంత వైద్య సేవలు అందుబాటులో ఉంచడం మరియు వీలైనంత తక్కువ వ్యవధిలో నాణ్యమైన, అధునాతన దంత వైద్యం అందించడం. నెల్లూరు మరియు పరిసరప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మనవి.**

**డా॥ నువ్వుల శివకుమార్**
అకడమిక్ డీన్
నారాయణ దంత వైద్య కళాశాల



**నారాయణ డెంటల్ హాస్పిటల్ నందు నూతనముగా ఫాస్ట్‌ట్రాక్ దంత విభాగమును ప్రారంభించడమైనది ఈ విభాగము యొక్క ముఖ్య ఉద్దేశ్యము అతి తక్కువ సమయంలో వివిధ డెంటల్ స్పెషలిస్ట్ డాక్టర్లచే దంతవైద్య సేవలు అందించడం మరియు దంత పరీక్షలకు, మందులు, ఎక్స్-రే, పలు రకాలైనటువంటి వైద్యసేవలు ఒకే చోట పొందే వీలు కల్పించాము. ఇందువలన తక్కువ సమయంలో మెరుగైన చికిత్స పొందుటకు అవకాశం ఉంటుంది.**

**డా॥ అజయ్ రెజినాల్డ్**
ప్రిన్సిపల్, నారాయణ దంతవైద్య కళాశాల



**నారాయణ ఫాస్ట్‌ట్రాక్ క్లినిక్ నందు అన్ని దంతవైద్య సేవలు ఒకేచోటే అందుబాటులో వుంచాము ఇచ్చట అత్యాధునికమైన మరియు దంతవూద్యానికి సంబంధించిన ఇంప్లాంటేషన్‌ను, పళ్ళులేని వాళ్ళకి తక్కువ సమయంలో కట్టుడు పళ్ళు పెట్టుట క్లిప్పింగ్స్ పలువరుసను పక్కాగా చేయుట వంటి సేవలను ప్రముఖులైన వైద్యనిపుణుల పర్యవేక్షణలో తగు సూచనలు అందించడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని సద్వినియోచం చేసుకోగలరు.**

**డా॥ కె.వి. సునీల్ కుమార్**
కో-ఆర్డినేటర్, నారాయణ దంతవైద్య కళాశాల

చర్మ సమస్యలపై....

# జాగ్రత్త అవసరం...

## పడకపోతే ఫలితం ఇలాగే





డా॥ ఎ. విజయమోహన్ రావు
ప్రొఫెసర్ & హెచ్‌వోడి
చర్మవ్యాధుల చికిత్సా విభాగం

ఎగ్జిమా అనేది గ్రీకు పదం. నీటి బుడ్డల మాదిరిగా ఏర్పడటమని దీని అర్థం. దీనినే డెర్మటైటిస్ అని కూడా వ్యవహరిస్తారు. ఎగ్జిమాలో చర్మం ఎరుపుదనంతో కమిలినట్లు కనిపించడం, కొద్దిగా పొరలుగా తయారవడం, వాపు ఉండడం, నీటి బుడ్డలు కనిపించడం, వ్యాధి సోకిన ప్రాంతం స్రావయుక్తంగా ఉండడం, వంటి లక్షణాలు కనిపిస్తాయి. దురద ప్రధాన లక్షణం, కాకపోతే వివిధ వ్యక్తుల మధ్య దీని తీవ్రత విషయంలో కొంత తేడా కనిపిస్తుంది. ఎగ్జిమా వ్యాధి బయటపడేటప్పుడు ఒక నిర్దష్టమైన విధానాన్ని అవలంభిస్తుంది. మొదట చర్మం ఎరుపు రంగులో కములుతుంది. తరువాత వాపుతో కూడిన పొక్కులు లేస్తాయి. ఇవి క్రమంగా నీటి బుడ్డల ఆకృతిని సంతరించుకుంటాయి, తరువాత రసి కారడం ప్రారంభమవుతుంది. కొంత కాలం తరువాత అస్పష్టమైన పొక్కులు తయారవుతాయి. ఈ సమయంలో సరైన చికిత్స తీసుకుంటే చర్మం తిరిగి మామూలుగా తయారవుతుంది. మచ్చలు కూడా పడవు. ఒకవేళ చికిత్స తీసుకోనట్లయితే చర్మపు ఉపరితలం పొడలుగా తయారై వ్యాధి మొదటి కొస్తుంది. ఈ విధంగా దీర్ఘకాలిక వ్యాధిగా మారుతుంది.



**డెర్మటైటిస్ అంటే చర్మానికి వచ్చే ఇన్‌ఫ్లమేషన్ అని అర్థం. ప్రత్యేకమైన ఇన్‌ఫెక్షన్ కనిపించినపుడు దానిని డెర్మటైటిస్ గా వ్యవహరించడం పరిపాటి. చర్మానికి సంబంధించిన వ్యాధి. కొంతమంది "ఎక్యూట్ స్కిన్ ఇన్‌ఫ్లమేషన్"ని డెర్మటైటిస్ గాను, క్రానిక్ స్కిన్ ఇన్‌ఫ్లమేషన్‌ని "ఎగ్జిమా" గాను వ్యవహరిస్తారు.**

**కారణాలు :** ఎగ్జిమా ప్రధానంగా రెండు మౌలికాంశాల వలన వస్తుంది. ఒకటి ఆయా వ్యక్తులకు ఎలర్జీ ఏర్పడే తత్వం ఉండడం, రెండు ఎలర్జీని కలిగించే అంశాలకు గురికావడం. కొంత మందిలో ముఖం, మెడ, చేతులు వంటి భాగాలలో ఎగ్జిమా ఎక్కువ కనిపిస్తుంది. దీనికి కారణం సూర్య కిరణాలు పడక పోవడమే. ఈ తరహా వ్యక్తులలో మామూలు సందర్భాలలో ఎండ వలన ఇబ్బంది కలుగకపోయినప్పటికి సూర్య కిరణాల తాకిడికి తోడు కొన్ని ప్రత్యేకమైన అంశాలు తోడైనప్పుడు ఎగ్జిమా వస్తుంది. ఉదాహరణకు కొన్ని రకాల బి.పి మందులకు, కొన్ని రకాల షుగర్ మందులకు అలాగే మూత్రాన్ని జారీ చేయడానికి వాడే క్లోర్‌థియాజైడ్‌కు, ఇటువంటివే మరికొన్ని మందులకు ఈ లక్షణం ఉంటుంది. అలాగే కొన్ని రకాల గడ్డిజాతి మొక్కలు, (వయ్యారిభామ మొక్కల ఆకులు పూలు తాకినప్పుడు) ఎగ్జిమాను ప్రేరేపించే అవకాశం ఉంది.

స్పర్శ వలన వచ్చే కాంటాక్ట్ డెర్మటైటిస్ పారిశ్రామికీకరణం రసాయన పదార్థాల వినియోగం పెరుగుతుండటం వంటి కారణాల వలన డెర్మటైటిస్ క్రమంగా పెరిగిపోతున్నది. ఏదైనా సరిపడని వస్తువు శరీరానికి తగిలినప్పుడు ఆ ఒక్క భాగంలోనే కాకుండా మిగతా శరీరానికంతటికీ ఎలర్జిక్ రియాక్షన్ పాకే అవకాశం ఉంది.

**సౌందర్య సాదనాలు :** జుట్టు కోసం వాడే రంగులు, బొట్టుకోసం వాడే కుంకుమ మొదలైన పదార్థాల వలన డెర్మటైటిస్ వస్తుంది. అలాగే పెదాలకు వేసుకునే లిప్‌స్టిక్స్, ఎర్ర చందనపు పేస్టు, పర్‌ఫ్యూమ్స్, ముఖానికి రాసుకునే క్రీములు, గోళ్ల రంగులు, ఐబ్రో పెన్సిళ్లు, హెయిర్ రిమూవింగ్ పదార్థాలు, కృత్రిమ పరిమళ పదార్థాలతో తయారైన తల నూనెలు, షాంపూలు ఇవన్నీ డెర్మటైటిస్‌ను కలిగించే అవకాశం ఉంది. లిప్‌స్టిక్ వలన వచ్చే డెర్మటైటిస్ ఎక్కువగా కింది పెదవికే పరిమితమవుతుంది. వాపు ఉంటుంది. స్రావాలు ఉండవచ్చు. లేదా పెదవి పొడిపొడిగా తయారై చిట్లవచ్చు. గోళ్ల రంగుల వల్ల వచ్చే డెర్మటైటిస్ కేవలం గోళ్ళకే పరిమితం కాకుండా చెంపలు, కనురెప్పలు, మెడ మొదలైన భాగాల్లో కూడా కనిపిస్తుంది. వస్త్రాలు ఇతరత్రా : రబ్బరు చెప్పులు, గ్లవ్స్, కండోమ్స్, కళ్లజోడు ఫ్రేములు, వాచీ స్ట్రాపులు, జంతు చర్మాలతో తయారైన వస్తువులు, రోల్డ్‌గోల్డ్ నగలు వీటన్నింటివలనా డెర్మటైటిస్ వచ్చే అవకాశం ఉంది. ఉక్కపోతగా ఉండే కాలంలో వాటి వలన ఇబ్బంది ఎక్కువ కావడాన్ని గమనించవచ్చు. ఉక్కపోతగా ఉండే కాలంలో చెమటలు ఎక్కువగా పట్టడం దీనికి కారణం. నికెల్‌తో తయారైన వస్తువులు కూడా ఎలర్జీలను కలిగిస్తాయి.

**చికిత్స :** సమస్య ఏ స్థాయిలో ఉన్నా ముందుగా వైద్యుని సంప్రదించి వారి సలహా సూచన మేరకు చికిత్స తీసుకోవడం మంచిది.


# కాలేయానికి విఘాతం కలిగించొద్దు



తెలుసుకుందాం..!



డా॥ ఎం.జి శ్రీనివాస్
మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజి విభాగం



**శరీరంలో అతి ముఖ్యమైన అవయవం కాలేయం, ఆహారం అరగాలన్నా, తిన్నది ఒంటబట్టాలన్నా కాలేయం పనితీరు బాగుండాలి. అలాంటి కీలకావయవంలో కొవ్వు అధికంగా చేరిపోతే ఫ్యాటీలివర్ సమస్య మెదలవుతుంది. ఆ సమస్యను అలాగే నిర్లక్ష్యంగా వదిలేస్తే లివర్ సిర్రోసిస్‌గా మారి ప్రాణాలు పోయే ప్రమాదం కూడా ఉంటుంది. అందుకే కాలేయ సమస్యల విషయంలో నిర్లక్ష్యంగా ఉండకూడదు.**

పై పొట్టలో నొప్పి వస్తుంటే ఎసిడిటీ అనుకుని తెలిసిన మాత్రలేవో వేసుకుని ఉండిపోతారు. చివరకు నొప్పి ఎక్కువయ్యాక అసుపత్రికి వెళితే అల్ట్రాసౌండ్ పరీక్షల్లో ఫ్యాటీలివర్ అని తెలుతుంది. నిర్లక్ష్యం చేస్తే ఈ సమస్య లివర్ సిర్రోసిస్‌కు దారి తీసి ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంది.

### కారణాలు

ఫ్యాటీ లివర్ సమస్య చేజేతులా కొనితెచ్చుకుంటున్నదే. అల్కాహాల్ ఎక్కువగా తీసుకునే వారిలో ఫ్యాటీ లివర్ సమస్య కనిపిస్తుంది. నూనె పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం, చిప్స్, బర్గర్స్ వంటి జంక్‌ఫుడ్స్ తినడం, ఉదయం అల్పాహారం తీసుకోకపోవడం, సమయపాలన లేని భోజనం, ఆహారపు అలవాట్లలో మార్పులు కాలేయంవాపుకు కారణమవుతున్నాయి. డయాబెటిస్ మూలంగా కాలేయంలో కొవ్వు పేరుకుపోయే అవకాశం కూడా ఉంది.

### ఏం జరుగుతుంది ?

శరీరంలోని కొవ్వును వివిధ భాగాలకు అందజేసే ప్రక్రియను నిర్వర్తించడంలో లివర్ ప్రధానపాత్ర పోషిస్తుంది. శరీరంలోకి వచ్చిన ఫ్యాట్ అంతా కాలేయంలో నుంచి వచ్చిన ఎంజైమ్స్‌తోనే జీర్ణం అవుతుంది. శరీరానికి, గుండె వంటి కొన్ని అవయవాలకు కొంత ఫ్యాటీ యాసిడ్స్ అవసరమవుతాయి కానీ అధిక మొత్తంలో కొవ్వు వచ్చి చేరినపుడు అది శరీరంలో పేరుకుపోతుంది. ఫలితంగా కణాలు ఉబ్బి ఫ్యాటీలివర్ సమస్య మొదలవుతుంది. ఇది మొదటి దశ. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే ఉబ్బిన కణాలు పగిలిపోతాయి దీంతో ఆ ప్రదేశం వాపు వస్తుంది ఇది రెండవ దశ. ఆల్కహాల్ ఎక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల ఈ సమస్య వచ్చినట్లయితే ఆల్కహాలిక్ హైపటైటిస్ అంటారు. ఆహారపు అలవాట్ల వల్ల వచ్చినట్లయితే నాన్‌ఆల్కహాలిక్ హైపటైటిస్ అంటారు. వైరస్ వల్ల వచ్చినట్లయితే వైరల్ హైపటైటిస్ అని పిలుస్తారు. ఈ దశలో కూడా చికిత్స తీసుకోకపోతే లివర్ పూర్తిగా పాడవుతుంది దీన్ని లివర్ సిర్రోసిస్ అంటారు.

### లక్షణాలు

పొట్టలో బరువుగా ఉంటుంది, ఆకలి తగ్గిపోతుంది, పొట్ట పై భాగంలో నొప్పిగా వుంటుంది. కొందరిలో అల్ట్రాసౌండ్ పరీక్షలో ఫ్యాటీ లివర్ ఉన్నట్లుగా తెలుస్తుంది. లక్షణాలు మాత్రం కనిపించవు. రెండో దశలో కామెర్లు (జాండీస్) కనిపిస్తాయి. రక్తస్రావం మొదలవుతుంది. రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. ఇన్‌ఫెక్షన్స్ వస్తుంటాయి. లివర్ ఫంక్షన్ తగ్గిపోతుంది, పొట్టలో, కాళ్లలో నీరు పేరుకుపోతుంది. మూడోదశలో కూడా ఇవే లక్షణాలు కనిపించడంతో పాటు ఇతర అవయవాలు దెబ్బతినడం మొదలవుతుంది. కిడ్నీ, గుండెపై ప్రభావం వడుతుంది.


### చికిత్స ఉందా ?

లక్షణాలు కనిపించినపుడు వైద్యులను సంప్రదించాలి. ఫ్యాటీలివర్ సమస్య ఎందుకు వచ్చిందో తెలుసుకోవడానికి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలి. కారణాన్ని తెలుసుకుని అందుకు తగిన చికిత్స తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. ముందుగా అల్ట్రాసౌండ్ అబ్డామిన్ స్కానింగ్‌ను ఫాస్టింగ్‌లో చేయించుకోవాలి. కాలేయ పనితీరును తెలుసుకోవడానికి లివర్ ఫంక్షన్ టెస్ట్ ఉపయోగపడుతుంది. ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవడం బరువును తగ్గించుకోవడంతో పాటు మందులు వాడటం ద్వారా సమస్య నుంచి బయటపడవచ్చు.

---

# రక్తపోటు పెరిగేకొద్ది కష్టం - నష్టం





డా॥ విష్ణు అంజన్ నరెడ్డి
అసోసియేట్ ప్రొఫెసర్
జనరల్ మెడిసిన్ విభాగం

**అసలు బి.పి. అంటే ఏమిటో తెలుసుకుందాం... రక్తం ఒక చోట నుండి మరోచోటుకు ప్రవహించాలంటే రక్తనాళాల్లో అది కొంత ఒత్తిడితో ప్రవహించాల్సిందే. దాన్నే బ్లడ్ ప్రెజర్ అంటారు. సాధారణ బి.పి. 120/80 ఉండాలన్నది అందరికీ తెలిసిన విషయమే. ఇందులో మొదటి విలువను సిస్టోలిక్ బి.పి. అని, రెండవ విలువను డయాస్టోలిక్ బి.పి. అని అంటారు.**

ఆరోగ్యానికి సంబంధించి ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటాం. కీళ్ళనొప్పులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటాం, ఏదైనా తింటే ఆరోగ్యం చెడిపోతుందని తెలిస్తే చాలు, దానికి అన్ని రకాలుగా దూరంగా ఉండటానికి ప్రయత్నిస్తాం. అదే క్రమంలో అప్పుడప్పుడు బి.పి ని కూడా చెక్ చేసుకుంటూ ఉండడం మరిచిపోకూడదు. ఎందుకంటే హై బి.పి అయినా లో బి.పి అయినా సమస్య తీవ్రమైతే గానీ, దాని లక్షణాలు పైకి కనబడవు. సమస్య తీవ్రమయ్యాక ఇబ్బందులు పడేకంటే దాని గురించి ముందుగానే తెలుసుకుని జాగ్రత్తలు పాటించడం మంచిది.

### హై బి.పి కి కారాణాలు

కొన్ని సార్లు మనం వాడే మందులు కూడా హై బి.పి కి కారణం కావచ్చు. ఉదాహరణకు ఆస్తమా, థైరాయిడ్ లేదా ఇంకేవైనా మందులు వాడుతున్నపుడు బి.పి కి గురయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా మహిళల్లో ప్రెగ్నెన్సీ రాకుకండా మందులు వేసుకోవడం వల్ల హై బి.పి సమస్య రావచ్చు. అందుకే ఏ చికిత్స తీసుకుంటున్నా ఎప్పటికప్పుడు బి.పి లెవల్ చెక్ చేసుకుంటూ ఉండాలి. ఆల్కహాల్ తీసుకోవడం, సిగరెట్లు కాల్చడం, ఆహారంలో సోడియం శాతం అధికమవ్వడం వలన కూడా హై బి.పి కి గురయ్యే అవకాశాలు ఎక్కువ. వంశపారంపర్యము కూడా ఒక కారణము.

### హై బి.పి వలన జరిగే నష్టాలు

హార్ట్ ఎటాక్, పెరాలసిస్ (స్ట్రోక్, గుండెకు సంబంధించిన వ్యాధులు, కిడ్నీ ఫెయిల్ అవడం, కంటి చూపు తగ్గడం, ఫెరిఫెరల్ డిసీజ్ వచ్చే అవకాశాలు అధికమవ్వడం.

### చికిత్స

కారణము గుర్తించి బి.పి ఉన్న స్థాయిని బట్టి వైద్యుని సలహా మేరకు మందులు వాడాలి.

### లో బ్లడ్ ప్రెజర్ లక్షణాలు :

చిన్న పనులకే అలసిపోవడం, నీరసంగా ఉండడం, అస్తమానం నిద్రమత్తులో ఉండడం, బి.పి చివరి దశలో కోమాలోకి వెళ్లే ప్రమాదముంది.

### లో బ్లడ్ ప్రెజర్ కారణాలు

లో బ్లడ్ ప్రెజర్‌కి ఇది కారణము అని చెప్పలేము, ఈ కింది వాటితో సంబంధము కలిగి ఉండవచ్చు. గర్భము ధరించిన వారిలో, హార్మోన్‌ల సమస్యలు కొన్ని మందుల దుష్పరిణామాల వలన, హార్ట్ ఫెయిల్యూర్ ఉన్న వారిలో, కాలేయం వ్యాధులలోను.

### ముఖ్య కారణాలు

రక్తస్రావము, శరీర ఉష్ణోగ్రత బాగా తగ్గినపుడు, శరీర ఉష్ణోగ్రత బాగా పెరిగినపుడు, గుండె కండరాల వ్యాధులు, సెప్సిస్, వాంతులు, విరేచనాలు మూలాన డీహైడ్రేషన్ వలన, కొన్ని మందుల రియాక్షన్ వలన, మితిమీరిన తాగుడు, సివియర్ ఎలర్జిక్ వలన, శస్త్రచికిత్స సమయంలో మత్తుమందు దుష్ప్రరిణామము వలన.

### చికిత్స

కారణాన్ని బట్టి చికిత్స చేయాలి, వైద్యులను సంప్రదించి వారి సలహాలు తీసుకోవాలి.

### హై బ్లడ్ ప్రెజర్ లక్షణాలు

- తొందరగా అలసిపోవడం
- నీరసంగా ఉండడం
- చెమటలు పట్టడం
- తల తిరగడము
- తూలిపోవడము

### బ్లడ్ ప్రెజర్ రీడింగ్

| సిస్టోలిక్ | - | డయాస్టోలిక్ |
|---|---|---|
| 210 - 120 | - | స్టేజ్ 4 హై బ్లడ్ ప్రెజర్ |
| 180 - 110 | - | స్టేజ్ 3 హై బ్లడ్ ప్రెజర్ |
| 160 - 100 | - | స్టేజ్ 2 హై బ్లడ్ ప్రెజర్ |
| 140 - 90 | - | స్టేజ్ 1 హై బ్లడ్ ప్రెజర్ |
| 130 - 85 | - | హై నార్మల్ బ్లడ్ ప్రెజర్ |
| 120 - 80 | - | నార్మల్ బ్లడ్ ప్రెజర్ |
| 110 - 75 | - | లో నార్మల్ బ్లడ్ ప్రెజర్ |
| 90 - 60 | - | బార్డర్ లైన్ లో బ్లడ్ ప్రెజర్ |
| 60 - 40 | - | టూ లో బ్లడ్ ప్రెజర్ |
| 50 - 30 | - | డేంజర్ బ్లడ్ ప్రెజర్ |

# నారాయణలో థైరాయిడ్‌కు అద్భుత చికిత్స






డా॥ రమేష్ బాబు
అసిస్టెంట్ ప్రొఫెసర్
ఇ.ఎన్.టి. విభాగం

నెల్లూరు జిల్లా మనుబోలుకు చెందిన ఒక మహిళ (21) గొంతులో వాపు సమస్యతో నారాయణ హాస్పిటల్‌లోని చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగంలోని డా॥ రమేష్ బాబు గారిని సంప్రదించింది. మొదట గొంతు వాపు చిన్నగా ఉందేదని, గత 6 నెలలుగా వాపు క్రమంగా పెరగడంతోపాటు అప్పుడప్పుడు గొంతు నొప్పి కూడా వస్తుందని ఆమె తెలిపారు.

డా॥ రమేష్ బాబు గారు ఆమెను పరీక్షించి అవసరమైన వైద్య పరీక్షలు USG-Neck, Video Laryngo Scopy, Thyroid Profile మరియు FNAC Thyroid పరీక్షలు నిర్వహించి, ఆమెకు కుడివైపు (Thyroid Gland) థైరాయిడ్ గ్రంధి లోని చెడు మార్పు వలన Right Solitary Adenoma అనే వ్యాధిగా నిర్ధారించారు. ఈ




సమస్యకు శస్త్రచికిత్స అవసరమని వారి కుటుంబ సభ్యులకు తెలుపగా అందుకు వారు అంగీకరించడంతో వెంటనే Right Hemi Thyroidectomy అనే శస్త్రచికిత్సను నిర్వహించి కుడివైపు ఉండే చెడు థైరాయిడ్ గ్రంధిని పూర్తిగా తొలగించి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డాక్టరు గారు మాట్లాడుతూ చిన్నవయస్సు అయినప్పటికీ, గ్రంధిపనితీరు బాగా ఉన్నా, గ్రంధి లో వాపు ఎక్కువగా ఉన్నందున, అది చెడుగా మారుతునందువలన దానిని తొలగించవలసిన అవసరం ఎంతైనా ఉంటుందని తెలిపారు. వయస్సుతో నిమిత్తం లేకుండా గొంతు వాపును అశ్రద్ధ చేయకుండా ప్రాథమిక పరీక్షలు USG-Neck, Endoscopy, Thyroid Profile, FNAC ద్వారా నిర్ధారించుకుని ఒక వేళ థైరాయిడ్ గ్రంధి సమస్య ఉన్నట్లయితే దాని పరిమాణం, పనిచేయు విధానం, కణజాలంలో మార్పు తదితర అంశాలను నిర్ధారించుకుని అవసరమైన వైద్యము లేదా శస్త్రచికిత్స చేయించుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు.

నారాయణ హాస్పిటల్‌లోని అత్యాధునిక పరికరాలకు తోడు రేడియాలజీ, పేథాలజీ, మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ విభాగాలలో అనుభవజ్ఞులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని, ఇందువలన ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ జరుగుతుందని తద్వారా త్వరితగతిన చికిత్స పొందేందుకు అవకాశం ఉంటుందని ఈ సదుపాయాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

## మా విన్నపము

అనేక ఆరోగ్య లోపాలతో వచ్చే లక్షల మంది ప్రజలకు మెరుగైన వైద్యసేవలందిస్తూ... వారిని పూర్తి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్ది / దిద్దుతూ... అనేక పథకాలతో ఎంతో మందికి ఊరట కలుగచేస్తున్న

నారాయణ హాస్పిటల్ మీ విలువైన సూచనలు అందుకోవాలని కోరుకుంటుంది.

గతంలో వైద్య సేవలందుకున్న వారు / ప్రస్తుతం సేవలు పొందుతున్నవారు మీ సలహాలు ఈ క్రింది వాట్సాప్, ఈ మెయిల్‌కు క్లుప్తంగా పంపగలరు

9640100555

feedback@narayanamedicalcollege.com

మీ సందేశం మా మరింత మెరుగైన సేవలకు సంకేతం...

**డా॥ ఎస్. సతీష్ కుమార్**
ఇన్‌చార్జ్ మెడికల్ సూపరింటెండెంట్
**నారాయణం హాస్పిటల్**

# వేరికోస్ వెయిన్స్


## ఆదమరవద్దు... అలక్ష్యం చేయవద్దు...

- వెనాసీల్ పద్ధతిలో చికిత్సలు.
- చికిత్స ఇప్పుడు ఎంతో సులభం
- నేటి ఆధునికతతో అంతా సరళం



డా॥ యస్. యుగంధర్
ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్
నారాయణ హాస్పిటల్

జీవితంలో ముందుకు సాగేందుకు కాళ్ళ ఆరోగ్యంగా ఉండడం ఎంతో అవసరం. కాళ్లకు సంబంధించిన ఓ సాధారణ వ్యాధి వేరికోస్ వెయిన్స్. కాళ్లలో సిరలు (వాడుక భాషలో నరాలు) వాచి అసాధారణంగా ఉబ్బిపోవడాన్ని వేరికోస్ వెయిన్స్‌గా పరిగణిస్తారు. వేరికోస్ వెయిన్స్ వ్యాధి ఎక్కువగా 30-70 సం॥ల మధ్య వయస్కులలో కనిపిస్తుంది. దీర్ఘకాలంపాటు నిలబడి లేదా కూర్చొని పనిచేసి వారికి కాళ్లల్లో వేరికోస్ వెయిన్స్ తలెత్తే ప్రమాదముంది. మహిళలలో ముఖ్యంగా గర్భిణీ సమయంలో ఈ సమస్య ఎక్కువగా ఏర్పడే అవకాశం ఉంది. ఈ వేరికోస్ వెయిన్స్ బారిన పడినవారిలో కాళ్లలో నొప్పి, కాళ్లు బరువెక్కిన భావన, కాళ్లలో మంట, కండరాలు బిగుసుకుపోవడం వంటి సమస్యలు, చాలాసేపు కూర్చొన్నా, నిలబడినా నొప్పి మరింత తీవ్రమవుతుంది. ఏదైనా సిర లేదా సిరల చుట్టూ దురదపుట్టి చర్మం నీలం రంగులోకి మారడం, పుండ్లు ఏర్పడడము. అరుదుగా ఈ సూక్ష్మ రక్తనాళాలు పగిలి హఠాత్తుగా రక్తం బయటకు చిమ్ముకొస్తుంది. మడమల చుట్టూ, పాదాల మీద వాపు రావచ్చు.







వేరికోస్ వెయిన్స్ సమస్యకు చికిత్సగా గతంలో మినిమల్లీ ఇన్‌వేసివ్ శస్త్రచికిత్స పద్ధతి ద్వారా శాశ్వత పరిష్కారంగా కోత పెట్టి ఆపరేషన్ లేకుండా చిన్న గాటుతో నరాలలో లేజర్ మిషన్ ద్వారా EVLT పద్ధతిలో చికిత్స అందుబాటులో ఉండేది. అయితే దీనికి Spinal Anaesthesia (వెన్నులో మత్తు ఇంజక్షన్) తర్వాత Tumescent (కాళ్లకు మత్తు) ఇవ్వాల్సిన అవసరం ఉండేది.

అయితే ఇప్పుడు ఎటువంటి అనస్థీషియా (మత్తు) లేకుండా, OPD లోనే ఈ వేరికోస్ వెయిన్స్‌కు చికిత్స చేయవచ్చు. "VENASEAL" పద్ధతి ద్వారా ఒక చిన్న సూది గాటుతో మొత్తం రక్తనాళాన్ని మూసివేయవచ్చు. అలాగే పేషంట్ అప్పటికప్పుడు నడిచి, పనికి పనికి వెళ్లవచ్చు. భారతదేశంలో అతి తక్కువ చోట్ల మాత్రమే జరిగే ఈ చికిత్సా పద్ధతి ఇప్పుడు నారాయణ హాస్పిటల్‌లో అందుబాటులో ఉంది.

వేరికోస్ వెయిన్స్‌తో బాధపడే వారు నిర్లక్ష్యం చేయకుండా నారాయణ హాస్పిటల్ లో సంప్రదించి నొప్పి నుండి శాశ్వత పరిష్కారం పొంది, ఒక్క రోజులోనే చికిత్స తీసుకుని ఉపశమనం పొందవచ్చు.

ప్రశ్న - సమాధానం

# అప్రమత్తత అవసరం



డా॥ ఎస్. ఎస్. సంపత్ కుమార్
ప్రొఫెసర్ & హెచ్‌వోడి
న్యూరాలజి విభాగం


ప్ర : పక్షవాతం రాకుండా ముందస్తు జాగ్రత్తలు ఏమైనా ఉన్నాయా ?

జ : పక్షవాతం చాలా తీవ్రమైన సమస్య సకాలంలో చికిత్స అందకపోతే దీర్ఘకాలం వైకల్యం బారిన పడే ప్రమాదముంది. కొన్నిసార్లు ప్రాణాలకు ముప్పు రావొచ్చు. అయితే మంచి విషయం ఏమిటంటే జీవనశైలి మార్పులతో అసలు పక్షవాతం రాకుండా చూసుకునే వీలుండడం. ఆరోగ్యకరమైన ఆహారం తినటం, కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం, రక్తపోటును నియంత్రణలో పెట్టుకోవడం, బరువు పెరగకుండా చూసుకోవడం. రక్తంలో గ్లూకోజ్‌ను నియంత్రణలో ఉంచుకోవడం, పొగ తాగకపోవడం, ఈ ఏడు అంశాలు పక్షవాతం ముప్పు తగ్గడానికి తోడ్పడతాయని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సూత్రీకరించింది. ఇవన్నీ పక్షవాతం ముప్పును తగ్గించడంలో గణనీయమైన పాత్ర పోషిస్తున్నట్లు తాజా అధ్యయనం కూడా బలపరుస్తుంది.



ప్ర : క్లాడికేషన్ అంటే ఏమిటి ? దీని లక్షణాలు ఎలా ఉంటాయి ?

జ : కాళ్లల్లో అప్పుడప్పుడూ పిందుతున్నట్లు (క్రాంప్స్) ఉండే నొప్పి కలగడాన్ని ఇంటర్‌మిటెంట్ క్లాడికేషన్ అంటారు. కాళ్లకు రక్త సరఫరా తగ్గడం వల్ల ఈ రకమైన నొప్పి వస్తుంది. సాధారణంగా పిక్కలు ఈ రకమైన నొప్పికి గురైనప్పటికీ, తొడ కండరాలు కూడా ఈ నొప్పికి గురవుతాయి. రక్తనాళాల లోపలి భాగంలో అడ్డంకి ఏర్పడి, రక్తప్రవాహానికి ఆటంకం ఏర్పడే విధంగా అవి సన్నబడి పోవడాన్ని ఎథిరోస్క్లీరోసిస్ అంటారు. ఇంటర్‌మిటెంట్ క్లాడికేషన్స్‌కు ఎథిరోస్క్లీరోసిస్ ఒక ప్రధాన కారణం. కాళ్లలో ఎథిరోస్క్లీరోసిస్ సమస్య ఉన్న వారిలో కనిపించే లక్షణాలు క్లాడికేషన్‌కు గురైన వారిలో కనిపిస్తాయి. అవి సయనోసిస్, జుట్టు రాలిపోవడం, శరీర ఉష్ణోగ్రత తగ్గిపోవడం, నాడి కొట్టుకునే వేగం తగ్గడం, చర్మపు రంగు మారడం, నొప్పి, స్పర్శ తగ్గడం, పక్షవాతం మొదలైనవి ప్రధానమైనవి.




# ఇలా చేయాలి...



డా॥ డి. సింధు ప్రియాంక
కన్సల్టెంట్
ప్లాస్టిక్ సర్జరీ విభాగం

ప్ర : శరీరంపై కాలిన గాయం అయిన వెంటనే నీళ్లు పోయకూడదు అంటారు నిజమేనా? కాలిన గాయం అయినపుడు ఎటువంటి పనులు చేయకూడదో వివరించండి.

జ : కాలినప్పుడు నీళ్లు పోయరాదు బొబ్బలొస్తాయనేది అపోహ మాత్రమే. కాలేటప్పుడు నీళ్లు పోయడం వలన ఆ భాగం చల్లబడి కాలే తీవ్రత తగ్గుతుంది. నూనె, ఇతర అయింట్‌మెంట్‌లు వెంటనే పూయడం వలన చర్మం గ్రంధులు మూసుకుని వేడి శరీరంలో నిక్షిప్తమౌతాయి. దీంతో ఇంకా ఎక్కువ చర్మం కాలి దెబ్బతినే అవకాశం అధికం. కాలిన తీవ్రతను బట్టి బొబ్బలెక్కుతాయి. అంతే కానీ నీళ్లు పోయడం వల్ల కాదు. నీళ్లు పోయడం వలన బొబ్బల తీవ్రత తగ్గుతుంది.



కాలిన గాయాలు అయినపుడు చేయకూడని పనులు: కాలిన గాయం మీద వెన్న, పిండి, వంటసోడా వంటివి అస్సలు పెట్టకూడదు., నూనెలు, క్రిమికీటక నాశని వంటి ద్రవాలు పూయరాదు. కాలిన గాయల వలన వచ్చిన బొబ్బలను గ్రుచ్చకూడదు లేదా పగులగొట్టకూడదు. గాయాలను అవసరానికి మించి ముట్టుకొనరాదు. కాలిన బట్టలు శరీరానికి అంటుకునిపోయి ఉన్నట్లయితే వాటిని బలవంతంగా తాకరాదు.

# కళ్ళను కాపాడుకుందాం...



డా॥ కుమార్ అమృత్
అసోసియేట్ ప్రొఫెసర్
కంటివ్యాధుల చికిత్సా విభాగం.

ప్ర : క్యాటరాక్ట్ అంటే ఏమిటి ?

జ : కంటిలో ఒక లెన్సు ఉంది....రానురాను ఈ లెన్సు పారదర్శకత్వాన్ని కోల్పోతుంది. చూపు మందగిస్తుంది. ఈ దశను క్యాటరాక్ట్ అంటారు.

ప్ర : క్యాటరాక్ట్ వచ్చిన వారిలో ఎటువంటి లక్షణాలు ఉంటాయి ? దీనికి ఏ విధంగా చికిత్స చేయగలం ?

జ : రానురాను నొప్పి లేకుండా కంటి చూపు తగ్గుతుంది. దగ్గర దూర చూపులలో వ్యత్యాసం దుర్లభం. రంగులు గుర్తుపట్టడంలో కష్టం, ఒకే దృశ్యం రెండుగా కనబడటం. కంటిపాప రంగుమారి తెల్లబడటం, మబ్బుమబ్బుగా ఉండటం. సామాన్య కంటి చూపును మళ్లీ తెచ్చుకోవడానికి ఒక సామాన్య ఆపరేషన్ ద్వారా చికిత్స పొందవచ్చు.

ప్ర : క్యాటరాక్ట్ ఆపరేషన్ దుష్పరిణామానికి దారితీస్తుందా ?

జ : ఇదొక సామాన్యమైన ఆపరేషన్, ఇందులో నొప్పి ఉండదు, రోగికి స్పృహ లేకుండా చేయరు, కంటి సంరక్షణ కోసం, క్యాటరాక్ట్ వచ్చిన వారిని పరీక్షించడానికి, వారికి చికిత్స చేయడానికి, జిల్లా అంధత్వ నివారణ సంఘములను జిల్లాస్థాయిలో ఏర్పాటు చేశారు.

# పునర్జన్మనిచ్చిన నారాయణ మాతృసేవ



స్పందన...



డా॥ సీతాలక్ష్మి
గర్భకోశవ్యాధి నిపుణులు
నారాయణ హాస్పిటల్

నెల్లూరుజిల్లా బుచ్చిరెడ్డిపాళెం లోని బలరాంనగర్ కు చెందిన పి.కళ్యాణి(22) తొమ్మిది నెలల నిండు గర్భంతో తన కాన్పు కోసం నగరంలోని అనేక హాస్పిటల్స్‌లో సంప్రదించింది. కళ్యాణి కి ఉన్న అనేక ఆరోగ్య సమస్యల దృష్ట్యా వారంతా ఆమెకు కాన్పు చేసేందుకు నిరాకరించడంతో కాన్పుకోసం నారాయణ హాస్పిటల్‌కు రావడం జరిగింది. కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల చికిత్సా విభాగంలోని డా॥ సీతాలక్ష్మి గారిని సంప్రదించింది. డాక్టరు గారు ఆమెను పరీక్షించగా తనకు 5వనెల గర్భవతిగా ఉన్నపుడు గుండె సమస్య ఉన్నదని తెలిపారని అందువలన ప్రాణహాని ఉంటుందని చెప్పారని కళ్యాణి తెలిపింది. అనంతరం డాక్టరు గారు ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించగా వైద్య పరీక్షలలో అనేక సమస్యలు అనగా థైరాయిడ్, గుండె సమస్య, ఉమ్మనీరు తక్కువగా ఉండడం, ఫిట్స్, ప్లేట్‌లెట్స్ తగ్గిపోవడం, కంటి చూపు తక్కువగా ఉండడం వంటి అనేక సమస్యలు పరీక్షల రిపోర్టులలో తెలిసాయి. వెంటనే డాక్టరు గారు కళ్యాణికి ఆమె సంబంధీకులకు పరిస్థితిని వివరించి, ప్రాణహాని కూడా ఉన్నదని తెలిపారు. ఏమైనా ఫర్వాలేదు మీరు చికిత్స చేయండి అని వారు డాక్టరు గారిని అభ్యర్థించగా, వెంటనే చికిత్సను ప్రారంభించి, థైరాయిడ్ సమస్యకు ఎండోక్రినాలజిస్ట్ సహకారం, గుండె సమస్యకు గుండె వ్యాధుల నిపుణుని, ఉమ్మనీరుకు సంబంధించి రేడియాలజిస్ట్, ఫిట్స్‌కు సాధారణ ఫిజీషియన్, ప్లేట్‌లెట్స్ సమస్యకు, రక్తం తక్కువగా ఉండడం వలన రక్తం అవసరంతో బ్లడ్ బ్యాంక్ వారి సహకారం, కంటి సమస్యకు కంటి వ్యాధుల వైద్యుని, ఇలా అందరి సహకారం తీసుకుని చికిత్స అందించారు.

ఉమ్మనీరు తక్కువగా ఉండడం వలన బిడ్డ ప్రాణానికి ప్రమాదం ఉందని గ్రహించి, వెంటనే ఆపరేషన్ చేయాలని వారి కుటుంబసభ్యులకు వివరించగా అందుకు వారు అంగీకరించడంతో విజయవంతంగా ఆపరేషన్ చేసి పండంటి బిడ్డను ఆదంపతులకు అందించారు.

ఈ సందర్భంగా డా॥ సీతాలక్ష్మీగారు మాట్లాడుతూ అనేక ఆరోగ్య సమస్యలతో నెలలు నిండిన గర్భవతికి కాన్పు చేయడం ఆషామాషీ విషయం కాదని, నారాయణ హాస్పిటల్‌లో అన్ని విభాగాల వైద్యులు అందుబాటులో ఉన్నందున ఎప్పటికప్పుడు వారి సహకారం తీసుకుని విజయవంతం చేయడం జరిగిందని, ఈ సందర్భంగా వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.


ఆపరేషన్ అనంతరం కళ్యాణి మాట్లాడుతూ అనేక ఆరోగ్య సమస్యలతో ఉన్న నేను కాన్పు కోసం నగరంలోని అనేక హాస్పిటల్స్ తిరిగాను, వారందరూ నాకు ప్రాణహాని ఉందని కాన్పు చేసేందుకు నిరాకరించారు. నా పరిస్థితి చూసి చలించిపోయిన నా కుటుంబ సభ్యులు తెలిసినవారి సహకారంతో గౌ॥ జిల్లా కలెక్టర్‌గారిని మరియు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వారి వద్దకు వెళ్ళి వేడుకోగా... అధికారులు వెంటనే స్పందిస్తూ నారాయణ హాస్పిటల్‌కు వెళ్ళమని సూచించి సదరు హాస్పిటల్‌వారికి ప్రత్యేకంగా నాగురించి సమాచారం చేరవేశారు. చివరగా నేను నారాయణ హాస్పిటల్‌కు రావడం జరిగింది. ఇక్కడ డా॥ సీతాలక్ష్మీ గారు నా ఆరోగ్య పరిస్థితిని నాకు మా కుటుంబ సభ్యులకు వివరించి, కాన్పు చేసేందుకు ఒప్పుకున్నారు. వారు వారి బృందం నన్ను ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచి... ఎటువంటి వైద్య ఖర్చులు లేకుండా మందులతో సహ అన్ని ఉచితంగా శస్త్రచికిత్సలు అందించి నాకు పునర్జన్మనిచ్చారు. ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ వారికి, డా॥ సీతాలక్ష్మీ గారికి నేను జీవితాంతం ఋణపడి ఉంటాను.

## దేశవ్యాప్తంగా వున్న నర్సింగ్ విద్యాసంస్థలలో...

# మొదటి 10 స్థానాల్లో ఒకటిగా నిలిచిన నారాయణ

- ఇంటర్నేషనల్ అక్రిడేషన్ ఆర్గనైజేషన్ ద్వారా గుర్తింపుపొందడం జరిగింది.
- ఉన్నత యూనివర్సిటీల స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు పొందినది.





నారాయణ నర్సింగ్ విద్యార్థినులు డా॥ ఎన్టీఆర్ యూనివర్శిటీ వారు నవంబర్, డిశెంబర్ 2019 లో నిర్వహించిన పరీక్షలయందు అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినులను నారాయణ నర్సింగ్ కళాశాల డీన్ డా॥ ఎస్. ఇందిర గారు అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇటువంటి మెరుగైన ఫలితాలను యూనివర్శిటీ స్థాయిలో సాధించడం వెనుక ఎంతో కృషి ఉందని, ఇక్కడి వసతులు, సదుపాయాలు, విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు అవసరమైన అకడమిక్ ప్రోగ్రామ్, ప్రణాళికలు మొదలైనవి ఎంతో చక్కగా ఉన్నందునే ఇది సాధ్యమౌతుందని, ఇందుకుగాను తాను మొదటగా యాజమాన్యం వారికి కృజ్ఞతలు తెలియ జేస్తున్నానని తెలిపారు. అలాగే ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ప్రోత్సహించిన విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు బోధన సిబ్బందికి వారు సాధించిన ఘనతని ప్రశంసిస్తున్నాను. ప్రతి సంవత్సరం నారాయణ నర్సింగ్ విద్యాసంస్థలలో M.Sc (N), B.Sc(N), PBBSc(N) కోర్సుల యందు వివిధ ఉన్నత యూనివర్సిటి ర్యాంకులు గడిస్తుంటారు.

నారాయణ నర్సింగ్ విద్యాసంస్థలలో అవలంభిస్తున్న విధానాలు, సదుపాయాలుకు గాను, ఇంటర్నేషనల్ అక్రిడేషన్ ఆర్గనైజేషన్ ద్వారా గుర్తింపుపొందడం జరిగిందని, మరియు దేవ్యాప్తంగా ఉన్న ఉత్తమ విద్యాసంస్థలలో మొదటి 10 స్థానాలలో ఒకటిగా నారాయణ నర్సింగ్ విద్యాసంస్థలు నిలిచాయని ఆమె తెలిపారు.

డా॥ పి. నారాయణ గారి మార్గదర్శకత్వ మరియు సహాయ సహకారాలతో విద్యార్థినుల నైపుణ్యము, అత్యుత్తమ సామర్థ్యం మరియు నాయకత్వ లక్షణములు భవిష్యత్తులో నర్సింగ్ ప్రొఫెషన్ ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి బోధన సిబ్బంది కృషి ఉంటుందని తెలియజేశారు.

Ms. Florence Nightingale "Mother of Modern Nursing" పుట్టిన రోజు సందర్భంగా WHO వారు జనవరి ఈ 2020 వ సంవత్సరాన్ని Nurses & Midwifery సంవత్సరంగా గుర్తించినందుకు గర్విస్తున్నానని, నారాయణ నర్సింగ్ విద్యాసంస్థలు ఈ సంవత్సరం "Nursing Challenge 2020" లో భాగంగా 200-300 ల midwives లను మాతృశిశు సంరక్షణ నైపుణ్యము మరియు నాయకత్వ లక్షణాలలో శిక్షణ ఇవ్వడానికి నిర్ణయించుకున్నట్లు ఆమె తెలిపారు.

ఈ సమావేశంలో నారాయణ నర్సింగ్ కళాశాల సిబ్బంది, ఏజీఎం భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు...
## వైద్యనిపుణులకు విజ్ఞప్తి...!

నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రచురింపబడుచున్న వైద్య నారాయణం ఆరోగ్య సమాచార స్రవంతి మాసపత్రికను ఆదరిస్తున్న పాఠక మహాశయులకు ధన్యవాదములు మా... మీ సమాచార స్రవంతి వృద్ధికి మీరందించే / తెలియజేసే సూచనలను సవినయంగా స్వీకరిస్తామని తెలుపుతూ... మీ సూచనలు సంక్షిప్తంగా దిగువ తెలిపిన ఫోన్ నెంబర్లకు స్వయంగా

- ఫోన్
- మెసేజ్
- వాట్సయాప్
- ఈ-మెయిల్ ల

ద్వారా తెలియజేయగలరు

**సి.హెచ్. భాస్కర్ రెడ్డి**
అసోసియేట్ ఎడిటర్,
**వైద్య నారాయణం**
**9490166200**
cbhaskarreddy@narayanamedicalcollege.com

**NAAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్**

ప్రఖ్యాతి గాంచిన ఇన్సూరెన్స్ కంపెనీలచే క్యాష్‌లెస్ సదుపాయం

**నారాయణ స్పెషాలిటీ హాస్పిటల్**
చింతారెడ్డిపాళెం, నెల్లూరు.
Ph : 0861- 2317963, 64, 2324111



ఆదునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు మరియు ఇతర పారామెడికల్ సిబ్బంది సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

### హాస్పిటల్‌లోని విభాగాలు

**సూపర్ స్పెషాలిటీలు**

- గుండె సంబంధిత వ్యాధుల విభాగం
- గుండె శస్త్రచికిత్సల విభాగం
- మెదడు నరాల చికిత్సల విభాగం
- మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సల విభాగం
- కిడ్నీ వ్యాధుల విభాగం
- మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్సల విభాగం
- ఎండో క్రైనాలజి విభాగం
- ఉదరకోశ వ్యాధుల విభాగం
- ఉదరకోశ శస్త్రచికిత్సల విభాగం
- ప్లాస్టిక్ సర్జరి విభాగం
- నియోనెటాలజి విభాగం

**స్పెషాలిటీలు**

- జనరల్ మెడిసిన్ విభాగం
- జనరల్ సర్జరీ విభాగం
- కీళ్ళు, ఎముకల విభాగం
- యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ కేసుల విభాగం
- కాన్పులు మరియు గర్భకోశవ్యాధుల విభాగం
- చిన్నపిల్లల వ్యాధుల విభాగం
- కంటి వ్యాధుల విభాగం
- శ్వాసకోశవ్యాధుల విభాగం
- చెవి, ముక్కు, గొంతు వ్యాధుల విభాగం
- చర్మవ్యాధుల విభాగం
- మానసిక వ్యాధుల విభాగం
- దంత వ్యాధుల విభాగం
- రేడియాలజి విభాగం
- అనస్థీషియా విభాగం

పడకలు : 1,580 ప్రత్యేక విభాగాలు : 25
ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200 అపరేషన్ థియేటర్లు : 23
బ్లడ్ బ్యాంకు (NABB గుర్తింపు పొందిన), 24 గంటల ఎమర్జెన్సీ, ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

**సంప్రదించవలసిన అధికారులు**

**డా॥ ఎస్. విజయ్ కుమార్** (కో-ఆర్డినేటర్)
**డా॥ ఎస్. సతీష్ కుమార్** (సి.ఇ.ఒ / ఇంఛార్జ్ మెడికల్ సూపరింటెండెంట్)
**డా॥ వై.వి. ప్రభాకర్** (మెడికల్ అడ్మినిస్ట్రేటర్)
**డా॥ బిజు రవీంద్రన్** (అడిషినల్ మెడికల్ సూపరింటెండెంట్)
**డా॥ డి. రామ మోహన్** (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)
**సి.హెచ్. భాస్కర్ రెడ్డి** (ఎ.జి.ఎం)